
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 1 జూన్ 2024 10పేజీలు


# కాషాయమైన కొండగట్టు







- రామనామ స్మరణంతో మార్మోగుతున్న పరిసర ప్రాంతాలు..
- దారులన్నీ కొండగట్టు వైపే...
- నేడే హనుమాన్ జయంతి

2 లో..





## కేజిఎఫ్‌ను తలపిస్తున్న రామగుండం

- కోట్ల రూపాయల మట్టి అక్రమ రవాణా
- అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో యథేచ్ఛగా దందా.!?
- రామగుండంలోని చెరువులకు మాత్రమే అనుమతుల ఆంతర్యం ఏమిటో...
- పొంచి ఉన్న భారీ ప్రమాదం

8 లో..

సూర్య-గోదావరిఖని:



విద్య మా హక్కు
సర్వ శిక్షా అభియాన్
అందరూ చదవాలి-అందరూ ఎదగాలి

## బడిబాట రీ షెడ్యూల్ చేయాలి

- ఎండలకు జంకుతున్న టీచర్లు

2 లో..

సూర్య, హుజురాబాద్



ప్రతి విద్యా సంవత్సర ప్రారంభంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడం కోసం ప్రభుత్వం నిర్వహించే బడిబాటను ఎండల తీవ్రత దృష్ట్యా రీ షెడ్యూలు చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ప్రతి ఏడాది జూన్ 1 నుండి గాని, జూన్ 7 నుండి గాని జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విద్యాశాఖ నిర్వహించేది. బడిబాట కార్యక్రమంలో రోజుకు ఒక విధమైన కార్యక్రమాన్ని ఇచ్చి ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులచే సమావేశాలతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించేవారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వం జూన్ నెల 3 నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని ప్రతిపాదించింది. కానీ ఈ ఏడాది మార్చి నుండే ఎండలు దండిగా ఉండడం మే నెల చివరి రోజుల్లో కూడా 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుండడం జరుగుతుంది.

## అందని వేతనాలు తీరని వెతలు

- దుర్భర స్థితిలో పారిశుద్ధ్య కార్మికులు
- నెలల తరబడి జీతం కోసం ఎదురుచూపులు

సూర్య, ఎల్లారెడ్డిపేట



నెలల తరబడి వేతనాలు అందక పోవడంతో పారిశుధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీలను శుభ్రంగా ఉంచాలని ఆంక్షలు విధించే అధికారులు, పాలకులు నెలనెలా జీతాలు అందించడంలో మాత్రం అలసత్వం వహిస్తున్నారని కార్మికులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి జీతాలు లేక జీవితాలు గడుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు తమ జీతాలు ఎప్పుడొస్తాయని కార్యదర్శులను వేడుకుంటున్నారు. మండల వ్యాప్తంగా 200 పైగా మంది పరిశుద్ధ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని సదరు కుటుంబాల దీనస్థితిని చూస్తున్న కొంతమంది కార్యదర్శులు అప్పులు తెచ్చి, సొంత జీతాల్లోంచి వేతనాలు చెల్లిస్తున్న ఉదంతాలు కూడా ఉన్నాయి. ఎమర్జెన్సీ విధులను అనారోగ్య పరిస్థితులను తట్టుకుని చేస్తున్నప్పటికీ వేతనాలు అందకపోవడంతో అప్పులు తెచ్చి కిరణ సామాను కొనుక్కునే పరిస్థితి ఉందని ఆవేదనగా చెబుతున్నారు. ఒకటో తేదీన వేతనాలు ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మల్టీపర్పస్ వర్కర్లు మాత్రం నాలుగు నుంచి ఐదు నెలల జీతాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించి వెంటనే తమకు జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో సత్తయ్య ను వివరణ కోరగా చిన్న అమౌంట్ ఉన్న గ్రామపంచాయతీలకు క్లియర్ అవుతున్నాయి. పెద్ద పంచాయతీల (మిగతా 2లో)

# పండుగలా బడిబాట నిర్వహించండి

**- బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి.. - పాఠశాలల్లో పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలి..**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - పాఠశాలల్లో అభివృద్ధి పనుల పరిశీలన**

**06 సూర్య మానకొండూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడి బాట కార్యక్రమాన్ని గ్రామాల్లో పండుగలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మానకొండూర్ మండలం ముంజంపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఏమేం పనులు చేపట్టారు, ఎంత వ్యయం.. పనులు ఎంత వరకు పూర్తయ్యాయి.. అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో చేపట్టాలని, విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. హాజరు శాతాన్ని



పెంచాలని, ఉపాధ్యా యులు విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువు పూర్తయిన తర్వాత చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు కొత్త రూపు తీసుకు వస్తున్నామని చెప్పారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ నిర్మాణం, గదుల్లో ఫ్లోరింగ్ తోపాటు పలు పనులు చేయిస్తున్నామని తెలిపారు. జూన్ 4 లోపు ఏ ఒక్క పని మిగిలి పోకుండా చూడాలని పేర్కొన్నారు. పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సైతం వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కిచెన్ షెడ్ల నిర్మాణంతోపాటు ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జూన్ 4వ తేదీ లోపు పనులు పూర్తి చేసి పాఠశాలలను అందంగా రెడీ చేయాలని సూచించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రావు, ఎంపీడీవో నర్సయ్య, ఎంఈఓ మధుసూదనాచారి, తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ ఆసుపత్రిలో నీటి కష్టాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం రోగులు నీటి కోసం కష్టాలు పడ్డారు. ఆసుపత్రిలో వివిధ వార్డుల్లో ఉన్న రోగులు కాళ్ల కృత్యాలు, స్నానాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం ఆసుపత్రి ట్యాంకులో నీరు లేకపోవడం వల్ల రోగులు ఇబ్బం దులు పడ్డారు. నీరు లేక ఆసుపత్రి బయట ఉన్న వాటర్ ప్లాంట్లకు వెళ్లి కొంత నీరును కొనుక్కొని వచ్చి తమ అవసరాలు తీర్చుకున్నారని పలువురు రోగులు చెప్పారు. ట్యాంకులలో నీరు లేకపోవడమే దీనికి ప్రధాన కారణం అని వారు ఆరోపించారు. శుక్రవారం ఉదయం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, విద్యుత్ శాఖ వారు ముందస్తు సమాచారం ప్రకటించినప్పటికీ ఆసుపత్రిలో పనిచేసే సంబంధిత అధికారులు, సిబ్బంది శ్రద్ధ చూపకపోవడంతో నీటి ట్యాంకులలో నీరు నింపకపోవడం వల్ల ఇబ్బందులు పడ్డట్టు రోగులు, వారి బంధువులు ఆరోపించారు. జనరేటర్ ఉన్నప్పటికీ సిబ్బంది దానిని వాడడం లేదని రోగుల బంధువులు అంటు న్నారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ఫోన్ లో సంప్రదించగా ఆయన అందుబాటులో లేరు. ఇప్పటికైనా రోగుల నీటి కష్టాల పట్ల ఆసుపత్రి ఉన్నతాధికారులు శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రపంచ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రపంచ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. జి.సుజాత అవగాహన ర్యాలీ జెండా ఊపి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో పొగాకు ఉత్పత్తులైన సిగరెట్, పాన్ మసాలా, జర్దా, గుట్కా, తంబాకు, కర్ర మొదలగు వాటి వలన రోజుకు 3500 చనిపోతున్నారని పొగాకు ఉత్పత్తుల వలన అసంక్ర మిక వ్యాధులైన క్యాన్సర్, రక్త పోటు, ఊపిరితిత్తుల వ్యాధులు, కార్డియో మస్కులర్ వ్యాధులు, డయాబెటిక్ వంటి దీర్ఘకాలిక రోగాలకు 60 శాతం మరణాలు సంభవిస్తున్నాయి.మన రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తుల ఉత్పత్తి మరియు అమ్మకం నిషేధ చట్టం కోప్టా యాక్ట్ (copta act 2003) ప్రకారం బహిరంగ ప్రదేశాల లో పొగ తాగుట నేరమని 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధమని తెలిపారు.మన కరీంనగర్ జిల్లాలో పొగాకు ఉత్పత్తుల వినియోగం వలనవచ్చే వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమాలు 128 విద్యా సంస్థల యందు 148 గ్రామాల యందు నిర్వహించడంతోపాటు, రైల్వే స్టేషన్ బస్టాండ్, పాఠశాల నందు పొగాకు వ్యతిరేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. ఈ అవగాహన ర్యాలీలో డాక్టర్. కే.వి. రవీందర్ రెడ్డి జిల్లా టీ. బి అధికారి, డాక్టర్ సనా జవేరియా పి.ఓ.ఎం. సి హెచ్,డాక్టర్ శిల్ప ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ ఆర్.ఎల్. కాంతారావు ఎస్.ఓ, ch. రంగారెడ్డి,డెమో. డిపిసి కోఆర్డినేటర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వడదెబ్బ తగిలి లారీ డ్రైవర్ మృతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని ఒక సిమెంట్ దుకాణానికి సిమెంటు లోడును తీసుకొచ్చిన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ జాకీర్ హుస్సేన్(60) వడదెబ్బతో శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు.పొద్దంత ఎండలో లారీ నడపటంతో వడ దెబ్బ తగిలినట్లు తెలిసింది. చొప్పదండికి రావడంతోనే అన్ లోడ్ చేయక ముందే కళ్ళు తిరగడంతో లారీ రోడ్డు ప్రక్కన నిలిపిన డ్రైవర్ ఒక షాప్ వద్ద బెంచ్ పై కూర్చుండి అక్కడికి అక్కడే కుప్ప కూలి పోయాడు. మృతుడు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడు కాగా మృతుడికి ఒక కొడుకు ఉన్నట్టు తెలిసింది.



## రాజిరెడ్డి సేవలు వెలలేనివి

**సూర్య, హుజురాబాద్**

పిల్లల్లో క్రీడాశక్తిని పెంచడం అయిన, ప్రజల్లో శరీరారోగ్యం పట్ల ఆసక్తిని పెంచడంలో పిడి కొన్ని రాజిరెడ్డి సేవలు వెలలేనివని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఫిజికల్ డైరెక్టర్ గా పదవీ విరమణ పొందిన కొన్ని రాజిరెడ్డికి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థులకు చేసిన సేవలతో పాటు, మైదానంలో వ్యాయామం పట్ల, యోగ పట్ల, ఫిట్ నెస్ పట్ల ఆయన తీసుకున్న శ్రద్ధ పై పలువురు వ్యాఖ్యానించారు. ప్రజల ఆరోగ్యం పట్ల మైదానంలో ఆయన తీసుకున్న శ్రద్ధను పలువురు గుర్తు చేశారు. అంకితభావంతో చేసే రాజిరెడ్డి లాంటి వ్యక్తులు చేసిన సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, అపరాధ ముత్యం రాజు, వెంకట్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, కే. నరసింహారెడ్డి, పోడిశెట్టి వెంకటరాజ%శీ%, రిటైర్డ్ టీచర్ వేల్పుల రత్నం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మతిన్, రాజేందర్, వేణు, సోమయ్య, రవీందర్, రమేష్, జెకె ప్రభాకర్, కొలిపాక సారయ్య, దశరథం, సదానందం, శ్రీనివాస్, కుమార్, మాధవరావు, రాజలింగం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తో క్రీడాకారులకు నైపుణ్యత

**సూర్య, హుజురాబాద్**

ప్రతి క్రీడాకారుడు తాను నేర్చుకుంటున్న క్రీడల్లో శిక్షణ తీసుకోవడం ద్వారా మంచి నైపుణ్యత సాధిస్తారని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నెలరోజుల పాటు జరిగిన హాకీ క్రీడాకారులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారునికి శిక్షణ వల్ల ఎంతో మేలు జరుగుతుందని, ఆయా రంగంలో మంచి నైపుణ్యత లభిస్తుందని అన్నారు. సీనియర్ల ద్వారా మరిన్ని మెలుకువలను నేర్చుకోవచ్చని అన్నారు. అనంతరం వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన బాలబాలికలకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. కోచ్ ను, సీనియర్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్, కౌన్సిలర్, కబడ్డీ క్రీడాకారుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, సమ్మయ్య, శ్యామ్, రమేష్, సలీం, సన్నీ తదితరులు పాల్గొన్నారు.





## వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు ఫెయిర్ వెల్ పార్టీ

**సూర్య తిమ్మాపూర్**

రామకృష్ణకాలనీ లోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు ఈసీఈ విభాగంలో బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నాల్గోవ సంవత్సరం చదువుతున్న వారికి SAYANORA-2K 24µµ Fair well Party కరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రధాన కార్యదర్శి డా. జి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలలో నేర్చుకొన్న నైపుణ్యలను అనుభావాలను సద్వినియోగం చేసుకోని,జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త ప్రధానకార్యదర్శి .డా.జి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు విశ్వనాథ్ వినోద్, సి.హెచ్. ప్రకాష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్ శ్రీనివాస్, ఈసిఈ విభాగాధిపతి. డా. ఎ. వెంకట రెడ్డి,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో బోధనేతర సిబ్బందికి పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి

**- బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వ ఆమోదిత ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో బోధ నేతర సిబ్బందికి ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ డిమాండ్ చేశారు . శుక్రవారం కరీంనగర్లోని బిఎంఎస్ కార్యాలయంలో జిల్లా ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో పనిచేస్తున్న బోధ నేతర సిబ్బంది కి ఈఎస్ఐ, పీఏఫ్ లను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచన చేయాలని, లేనిపక్షంలో బి ఎం ఎస్ ఆధ్వర్యంలో తగిన కార్యాచరణ చేపట్టి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో బి ఎం ఎస్ రాష్ట్ర నాయకులు పప్పుల సురేష్, జిల్లా నాయకులు ఎండి సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని యదేచ్ఛగా సాగుతున్న మట్టి దందా ?

### -నియంత్రించలేని రెవెన్యూ అధికారులు ?

**సూర్య ఎండపల్లి**




ఉమ్మడి వెల్గటూర్ మండలం నుండి నూతన మండలం గా పురుడు పోసుకున్న ఎండపల్లి నూతన మండలానికి ప్రభుత్వం మొదటి కార్యాలయంగా తాహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయగా మొదటి తాహసిల్దార్ గా మెండి ఉదయ్ కుమార్ ను నియమించారు. మౌళిక వసతుల కల్పనలో ప్రభుత్వం నిధులు కేటాయించక పోయినా అప్పటి తాహాసిల్దార్ దాతల సహకారంతో విరాళాల సేకరణ తో కార్యాలయానికి వసతులు సమకూర్చారు. దరి దాపుగా 13 నెలలు పనిచేసిన వేతనం కూడా రాక పోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫోన్ లో ప్రజల సమస్యలపై స్పందిస్తూ సేవలు అందించటం లో మండల ప్రజల మన్ననలు పొందారు. ఎన్నికల సమయంలో తాహాసిల్దార్ బదిలీ తో సేవలకు ఆటంకం కలిగింది. కొడిమ్యాల తహసీల్దార్ గా పనిచేసిన తాహాసిల్దార్ ను ఇక్కడ బదిలీ పై కేటాయించినా తన అయిష్టంగానే విధుల్లో చేరారని బహిరంగ గానే ప్రజలు ర్చించుకుంటున్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండక ఫోన్ లో కూడా సదరు అధికారి స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల వ్యాప్తంగా అక్రమ వ్యాపారాలైన అక్రమ ఇసుక, మట్టి వ్యాపారాలను అరికట్టడం లో ముఖ్య పాత్ర పోషించే తహసీల్దార్ కు ప్రజలు సమాచారం అందించినా స్పందించడం లేదనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. దీంతో అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా సాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ప్రజలు వివరణ కోరితే తనకు ప్రభుత్వం బీ ఎస్ ఎన్ ఎల్ మొబైల్ సర్వీస్ కేటాయించిందని ఎప్పుడూ సిగ్నల్ ఉండదని నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం కొసమెరుపు. మండల ప్రజలకు ఏ సమస్య వచ్చినా పెద్ద దిక్కుగా వ్యవహరించే అధికారి తీరు పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

### -పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష

### -అదనపు ఎస్పీ వినోద్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన ఏ.ఎస్.ఐ సత్య నారాయణ సేవలు పోలీసులకు స్ఫూర్తివం తమని అదనపుఎస్పీ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం పదవీ విరమణ చేసిన ఏఎస్ఐ సత్యనారాయణను శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన అదనపు ఎస్పీ ఈ కార్యక్రమాన్ని



ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 35 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఏ.ఎస్.ఐ సత్యనారాయణ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో RI జానీమియ, RSI లు కృష్ణ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### -తాసిల్దార్ ఇట్యాల కిషన్

**సూర్య కోరుట్ల**



నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కోరుట్ల తహసిల్దార్ ఇటియాల కిషన్ గురువారం పట్టణంలోనివిత్తన అమ్మకాల దుకాణాల పైన తహసిల్దార్ తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో డీలర్ లకి నకిలీ విత్తనాలు అమ్మకూడదని ఆదేశించారు, విత్తనాలు అమ్మే టప్పుడు రైతులకు పూర్తి వివరాలతో కూడిన రసీదులు ఇవ్వాలని తెలిపారు,లూజు విత్తనాలు కానీ, నకిలీ విత్తనాలు కానీ అమ్మినేటైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలో డీలర్ ల రిజిస్టర్లు, స్టాక్ బోర్డు, లైసెన్సులు, ఇతర పాత్రలు మరియు గోడౌన్లు పరిశీలించారు. ముఖ్యంగా నకిలీ విత్తనాలు నిర్మూలన, ప్రధాన అంశంగా మండల రెవెన్యూ అధికారి కిషన్ , వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్ తనిఖీలు నిర్వహించారు.

## భానుడి ప్రతాపానికి వాహనాలు దగ్ధం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో గల ద్విచక్ర వాహన మెకానిక్ తిట్ల అన్వేష్ ఇంటి ఆవరణలో శుక్రవారం ఎండ వేడిని తట్టుకోలేక సుమారు 20 ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇంటిలోని సామాగ్రి కూడా దగ్ధమవగా సుమారుగా 10 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించింది. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. నిరుపేద యువకుడు స్వయం ఉపాధి పొందుతూ ద్విచక్ర వాహనం మెకానిక్ గా జీవితం గడుపుతున్నాడు. అనుకోని సంఘటన వలన అతని కుటుంబం ఆర్థికంగా పూర్తిగా చితికి పోయే పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడు తిట్ల అన్వేష్ కోరుతున్నాడు.



## నరసింహుని సన్నిధిలో చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ పూజలు

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని తెలంగాణ రాష్ట్ర పోస్టల్ డిపార్ట్మెంట్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ విద్యాసాగర్ రెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం సాంప్రదాయ ప్రకారం మేళతాళాలతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న ఆయనను వేదపండితులు, అర్చకులు ఆశీర్వదించగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ స్వామి వారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, సూపరింటెండెంట్ ద్యావల్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నంభి నరసింహ మూర్తి, జగిత్యాల, ధర్మపురి పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మపురిలో భక్తుల రద్దీ



నేడు జరుగనున్న పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ధర్మపురిలో హనుమాన్ భక్తులతో రద్దీ పెరిగింది. శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ముందుగా పవిత్రమైన గోదావరి నదిలో స్నానం ఆచరించిన భక్తులు స్థానిక దైవమైన శ్రీ యోగ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అనుబంధ దేవాలయములైన శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములను వారు దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రేనవేషన్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.

## ఈనెల 7న మండల సర్వసభ్య సమావేశం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మండల సర్వసభ్య సమావేశం ఈనెల 7 శుక్రవారం ఉదయం 11:30 గంటలకు ఎంపీపీ తోట నారాయణ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఇట్టి సమావేశానికి మండల ప్రాదేశిక నియోజకవర్గం అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సర్వేయర్‌ని తొలగించాలని జిల్లా అధికారులకు ఫిర్యాదు

**సూర్య మల్లాపూర్**

మండలంలోని ఓబులాపూర్ గ్రామ శివారులోని వివాదాస్పద సర్వేనెంబర్ 49 భూ కొలతల విషయంలో సర్వేయర్ రవి ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడనే ఆరోపణ తో అతన్ని విధుల నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్, డివిషనల్ ఇంజనీర్ భూ కొలతలు, రికార్డు ల శాఖ అధికారుల కు ఓబులాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆన్లైన్ లో ఫిర్యాదు చేశారు. అయితే గతంలో కొలతలు సరిగా నిర్వహించలేదని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓబులాపూర్ గ్రామస్థులు నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే కాగా శుక్రవారం మళ్లీ కొలతలు నిర్వహించేందుకు డిఐ వెళ్లగా టీ పహాని తో కాకుండా గ్రామ నక్ష తో వివరిస్తూ పక్క సర్వే నంబర్ లు 41, 45, 46, 47, 48లను చూపుతూ సర్వేయర్ రవి తప్పుదోవ పట్టించారని మండలం లోని వివిధ గ్రామాల్లో కూడా అ అధికారి వైఖరి వివాదాస్పదంగానే వుందని మల్లాపూర్ మండల విధుల నుండి తొలగించి ప్రభుత్వ సర్వేయర్ నియమించాలని ఆన్లైన్ ఫిర్యాదులో కోరారు.

# దశాబ్ది వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## -పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి

**సూర్య-పెద్దపల్లి రూరల్**

తెలంగాణ రాష్ట్ర సాధన లో బి ఆర్ ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కె.సి.అర్ పాత్ర మరవ లేనిదని, దశబ్ద కాలం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కె. సి. ఆర్ కె దక్కుతుందని బి ఆర్ ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. రాఘవపూర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి మాజీ ఎమ్ ఎల్ ఏ దాసరి మనోహర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ల తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో కోరుకంటి చందర్ మాట్లాడు తూ దశాబ్దకాలం పాటు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా పనిచేసిన కెసిఆర్ సుభిక్షమ యిన పాలన అందించారాని, రైతులకు రైతు బంధు, రైతు భీమా తోపాటు వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్ లను పెంచి అందించిన ఘనత కె సి ఆర్ కె దక్కుతుందన్నారు. తమ పదిసంవత్సరాల పాలన లో తెలంగాణ రాష్ట్రం



అన్నిరకాలుగా అభివృద్ధి సంక్షేమ రంగాలలో దూసుకు పోయిందని, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ సందర్భంగా దశబ్ది ముగింపు ఉత్సవాలలో భాగంగా బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి అధిక సంఖ్య లో నాయకులు 1జూన్ రోజున హైదరాబాద్ లో జరిగే దశబ్ది ఉత్సవ ముగింపు కార్యక్రమం లో జరిగే కొవ్వొతుల ర్యాలీ లో పాల్గొనాలని, జూన్ 2 న హైదరాబాద్ లోని తెలంగాణ భావన్ లో కె సి ఆర్ అధ్యక్షతన జరిగే సమావేశానికి హాజరు కావాలని, జూన్ 3న పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగు సమావేశానికి అన్ని నియోజకవర్గ నాయకులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు, కార్పొరేటర్ పెంట రాజేష్, పార్టీ సీనియర్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నడిపల్లి మురళీధర్ రావు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, రామగుండం కార్పొరేషన్ లోని వివిధ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, అచ్చ వేణు, మేక సదానందం, పాలకుర్తి అంతర్గం మండల అధ్యక్షులు నవీన్ కుమార్, కోల సంతోష్ రావు, మాజీ సర్పంచులు బండారి ప్రవీణ్, నూకరాజు నాయకులు గొండ్ల అశోక్ ముల్కాల కొమరయ్య లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## -కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

## -కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం

### -ఏఐటీయూసీ నేత వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటి యుసి) గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని భాస్కర్ రావు భవన్ లో జరుగుతున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ కేంద్ర కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎఐటి యుసి పోరాటాలు చేస్తూనే ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెటు కోవాలని సూచించారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి లో ఈ మధ్య కాలంలో గని ప్రమాదాలు జరిగి కార్మికులు



ప్రాణాలు కోల్పోతున్నారని, వారి కుటుంబ సభ్యులు పెద్ద దిక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గని ప్రమాదాలు జరుగకుండా పటిష్టమైన రక్షణ చర్యలు యాజమాన్యం చేపట్టక పోవడం వల్ల కార్మికులు తరచూ ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారని ఆరోపించారు. బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలు ముఖ్యం అనే విషయాన్ని అధికారులు తెలుసుకొని ప్రమాదాలు జరుగకుండా పటిష్టమైన రక్షణ, భద్రతా చర్యలు చేపట్టి బొగ్గు ఉత్పత్తి చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి కి ఇవ్వాల్సిన దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా నిలిపి వేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బకాయిలను వెంటనే సింగరేణి కి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల సొంత ఇంటి పథకం అమలు చేయాలని, కంపెనీ కి వచ్చిన లాభాలను ప్రకటించి, జూన్ నెలలో 35 శాతం వాటా చెల్లించాలని సూచించారు. కార్మికుల పెర్క్స్ పై ఆదాయపు పన్ను ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాశ్, మిట్టపల్లి వెంకటస్వామి, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, సీనియర్ నాయకులు శేషయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, వీరభద్రం, ఎల్లా, నాయకులు ముస్కె సమ్మయ్య, కె.స్వామి, ఆరేల్లి పోషంతో పాటు అన్ని బ్రాంచిల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లోని కలవచర్ల గ్రామానికి చెందిన కుంట మొండయ్య (75) అనే వృద్ధుడు వ్యవసాయ బావి లో ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందాడు. గురువారం ఇంటి వద్ద నుంచి తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లిన మొండయ్య ఎండ తీవ్రతకు దప్పిక తీర్చుకునేందుకు కలవచర్ల శివారులోని సానిపిన్ని వేణు వ్యవసాయ భూమిలో గల బావిలో నీరు తాగేందుకు వెళ్లి ప్రమాద వశాత్తు జారి పడిపోయి ఈత రాకపోవడంతో మృతి చెందినట్లు రామగిరి ఎస్ఐ కాత్రేపు సందీప్ కుమార్ తెలిపారు. శుక్రవారం మొండయ్య కుమారుడు ఓదెలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు సమర్పించాలి

### -జిల్లా సహకార అధికారి శ్రీమాల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలని జిల్లా సహకార అధికారి శ్రీ మాల తెలిపారు.
పెద్దపల్లి జిల్లాలో 7 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు, 3 లేబర్ కాంట్రాక్టర్ సహకార సంఘాలకు ఎన్నికలను తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ జూన్ 6 నుంచి 28 మధ్యలో నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కాలపరిమితి ముగియబోయే ఇతర సహకార సంఘాలు, వారి యొక్క సంబంధిత ఫంక్షన్ రిజిస్ట్రార్లు, వారి యొక్క సంఘాల ఎన్నికల ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ హైదరాబాద్ వారికి సమర్పించాలని పేర్కొన్నారు.

# బడికి రాకుండా ఏ ఒక్కరు ఉండకుండా చూడాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



బడికి రాకుండా ఏ ఒక్కరు ఉండకుండా చూడాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్ అన్నారు. కమాన్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగిరి మండల స్థాయి బడ బాట ప్రోగ్రాం కు సంబంధించిన ప్రధానోపాధ్యాయులతో, వివో లు, మండల మహిళా సమాఖ్య, ఏపిపిసి చైర్ పర్సన్ లతో సమావేశం నిర్వహించడం జరిగింది. బడికి రాకుండా ఏ ఒక్కరు ఉండకుండా విలేజ్ కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఉచిత యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్, క్వాలిఫైడ్ టీచర్స్, స్కాలర్షిప్, ట్రాన్స్పోర్టేషన్ చార్జెస్, బాసర ఐఐటి లో అడ్మిషన్స్, ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారికి హైయర్ ఎడ్యుకేషన్ లెవెల్ లో రీయంబర్స్మెంట్ సదుపాయలపై అవగాహన కల్పించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, మైనింగ్ ఏడి శ్రీనివాస్, తహసీల్దార్ బోర్కర్ రాంచందర్ రావు, ఎంపిడివో శైలజ రాణి, ఎంపీవో మూల సమ్మిరెడ్డి,ఎంఈఓ సురేందర్, అంగన్వాడీ సూపర్వైజర్లు కొప్పుల అనిత, పరకాల శారద, పాల్గొన్నారు.

# సకాలంలో వాహన పన్ను చెల్లించాలి

### -జిల్లా రవాణా అధికారి పి.రంగారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని వాహనదారులందరూ సకాలంలో వాహన పన్ను చెల్లించాలని జిల్లా రవాణా అధికారి పి. రంగారావు శుక్రవారం తెలిపారు. జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు వాహనపన్నును సకాలంలో రవాణా శాఖకు చెల్లించాలని, వాహన పన్నులు సకాలంలో చెల్లించని యెడల వాహన తనిఖీలలో భాగంగా పట్టుకుంటే చెల్లించాల్సిన వాహన పన్నుపై అపరాధ రుసుము మొదటి నెల 50 శాతం, రెండవ నెల 100 శాతం, మూడవ నెల 200 శాతం అదనంగా వసూలు చేయబడుతుందని పేర్కొన్నారు.

# జూన్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### -మంథని ఇన్చార్జ్ సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసులు

**సూర్య మంథని**



మంథని కోర్టులో జూన్ 8 తేదీన శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయటానికి ఎర్పా టు చేసిన సమావేశంలో న్యాయ వాదులు,క్షక్షి దారులు సహకరించాలని ఇన్చార్జి సీనియర్ సివిల్ జడ్జి బి శ్రీనివాసులు కోరారు. రాజీ చేసుకో దగ్గ సివిల్ మరియు క్రిమినల్ కేసులతో పాటు, క్షణికావేశంలో చేసిన చిన్న నేరాల తో పాటు బ్యాంకుల ఋణాలకు సంబందించిన కేసులు, చెక్ బౌన్సు కేసులు,మోటారు వాహనాల ప్రమాద బీమా కేసుల పరిష్కారం కోసం ఈ లోక్ అదాలత్ ఉపయోగించుకోలని వారు కోరారు, ఈ సమావేశంలో ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జి శ్రీ వెంకటేష్ దృవ,బార్ అసోషియేషన్ అధ్యక్షులు కె.వి.ఎల్.ఎన్.హరిబాబు, ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి తో పాటు న్యాయ వాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయన నేత్రాలు సజీవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన బుద్దుల ఐలయ్య(80) శుక్రవారం మృతి చెందారు. ఐలయ్య కుమారుల ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ వారు ఆయన నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా కమాన్పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, ప్రముఖ సింగరేణి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ సానా రామకృష్ణ రెడ్డి వారి కుటుంబాన్ని అభినందించారు. వృద్ధుని మృతిని ప్రగాఢ సానుభూతి తెలిపారు. వృద్ధాప్యంలో నేత్రదానం చేయడం అంగీకరించడం, మరో ఇద్దరికి నేత్రదానం చేసినవారు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు పరశురాం, తిరుపతి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన మేర ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచాలి

## - జిల్లా కలెక్టర్ : అనురాగ్ జయంతి - వేములవాడలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**సూర్య, వేములవాడ**

జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత విత్తన,ఎరువుల దుకాణ దారులు,వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో గల మన గ్రోమోర్ సెంటర్,శ్రీ లక్ష్మి ఎరువుల విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,విక్రయాల నిర్వహణను,రిజిస్టర్లను,స్టాక్ వివరాలు కలెక్టర్ పరిశీలించారు. వానాకాలం 2024 పంటలకు జిల్లాలో అవసరమైన మేర ఎరువులు,విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే



స్టాక్ పెట్టుకొని రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నదని, మన జిల్లాలో సైతం ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మేర ఎరువుల నిలువలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎరువుల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మకూడదని,అమ్మినచో కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులకు సరిపోయే పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తే వారిపై పీడి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్,ఏఓ సాయి కిరణ్, ఉన్నారు.



## మృతుల కుటుంబాలకు 5వేల చొప్పున పేరం కిషన్ ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తునికి జలందర్ అనారోగ్యం తో ఇటీవల మరణించారు. ఇతనికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.దీకొండ మహేందర్ 11రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఇతనికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఈ రెండు నిరుపేద కుటుంబాలకు తనవంతుగా రాగంపేటకు చెందిన పేరం కిషన్ వారి తల్లి దండ్రులు స్వర్గీయ పేరం గంగమ్మ పేరం-బక్కయ్య జ్ఞాపకార్థం 5 వేల రూపాయలు చొప్పున ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.తాజా మాజీ గ్రామ సర్పంచ్ మామిడి లత -రాజేశం ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు తమ్ముడు పేరం సత్యనారాయణ- జయలక్ష్మి, కుమారుడు-కోడలు పేరం సురేందర్-సౌజన్య, కూతుర్లు అనురాధ, అన్నపూర్ణ, అరుణ, సంధ్యరాణి, మరదలు రాజేశ్వరి, కుమారుడు -కోడలు: గోపిక్రిష్ణ -సాకేత. కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మామిడి లత రాజేశం మాట్లాడుతూ ఇప్పటివరకు 12 నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్,మరియు పేరం శివయ్య,దీకొండ ప్రభాకర్,రమేష్, గజ్జెల సంపత్,తునికి లక్ష్మి,దీకొండ దుర్గమ్మ, ప్రవళిక, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కలలను నెరవేర్చండి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

చదువుకున్న చదువుకు సార్థకత వచ్చే విధంగా చేస్తూ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లో కిట్స్ లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగం సంపాదించడం చాలా ముఖ్యమని, చదివిన చదువుకు అప్పుడే సార్థకత లభిస్తుందని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ఇన్నాళ్లు అధ్యాపకులు చెప్పిన విషయాలను ఆకలింపు చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. పలువురు విద్యార్థులకు భవిష్యత్తులో బాగుపడడానికి చేయాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వరరావు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి డాక్టర్ కళ్ళం రవీంద్రబాబు, సమన్వయకర్తలు ప్రదీప్, దీపక్, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.






## పుట్టినరోజు.... పుణ్యకార్యం...

### - నిరుపేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణి..

**సూర్య, ఇబ్రహీంపట్నం**

పుట్టినరోజులు అంటేనే, కొందరు కేకులు, విందులు, చిందులు, వినోదాల మధ్య విచ్చలవిడి డబ్బు ఖర్చుచేసే ఈరోజుల్లో ఇబ్రహీంపట్నం మండలకేంద్రానికి చెందిన, పిట్టల వంశీ (సమాజ సేవకుడు) తన పుట్టినరోజు సందర్భంగా పుణ్యకార్యానికి పూనుకున్నాడు. ఎర్ధండి గ్రామ ఒడ్డెరకాలనికి చెందిన,కొందరు నిరుపేదవిద్యార్థులు, ప్రతిరోజు దాదాపు మూడు కిలోమీటర్లు, ఇబ్బందిపడి నడుచుకుంటూ చదువుకోవడానికి వెళుతున్నారని, ఎండాకాలంలో వర్షాకాలంలో చాలాఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఎర్ధండిగ్రామానికి చెందిన ఉప సర్పంచ్,శేఖర్ రుద్ర గారు, వంశీకీ తెలుపగ...స్పంధిచిన వంశీ ఒడ్డెరకాలని పిల్లలకు,తన వంతుగా 06 సైకిళ్ళు కొనియ్యడం జరిగింది.పిల్లలు చాలాసంతోషంగా వంశీకి, కృతజ్ఞతలు తెలుపుతూ,పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు, పుట్టినరోజువేడుకలు అనగానే హంగుఆర్భాటాలు చేసే యూత్ ని సేవవైపు ఆలోచింపజేసేలా వంశీచేసిన ఈ సేవకార్యక్రమానికి పలువురుపెద్దలు సామాజికమాధ్యమంలో ప్రశంసించారు. ఇట్టికార్యక్రములో రెబ్బటి రాజేందర్, నంపెల్లి రమేష్, బొమ్మేన గణేష్, నేమురి నరేష్, కుంభజి శ్రీకాంత్, అక్షయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్

### - రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు

**సూర్య, మల్లాపూర్**

నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, వ్యవసాయశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు మండలంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో తహసీల్దార్ వీర్ సింగ్, ఏఎస్ఐ లక్ష్మయ్య, వ్యవసాయ శాఖ అధికారి లావణ్య లు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాల లైసెన్స్, రసీదు బుక్, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులను అమ్మకానికి పాల్పడి రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని జనుము, జిలుగు లు అందుబాటులో వుంచుతామని అన్నారు. రైతులు నకిలీ విత్తనాల అమ్మకాలపై సమాచారం ఉంటే తెలియజేయాలన్నారు.



## మంథనిలో కాంగ్రెస్ ఆరాచకాలు యూపీని మరిపిస్తుంది

### -నాగేపల్లి లో పేదల ఇండ్లు కూల్చివేత అన్యాయం

### -జిల్లా జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, అతని తమ్ముడు అరాచకాలు అక్రమాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మంథని నియోజకవర్గంలో ఆరాచకాలు పెరిగి యూపీని మరిపిస్తునట్లు ఇందులో భాగంగానే నాగేపల్లి లో వాళ్ల ఆరాచకాలు యుపి రాష్ట్రాన్ని తలదన్నే విధంగా ఉన్నాయని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో గురువారం రోడ్డు విస్తరణ పేర అక్కడి గ్రామంలో కూల్చివేసిన పేదల ఇండ్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేదల ఇండ్లను కూల్చివేయడం అన్యాయం మని యుపిలో చేస్తున్న కార్యక్రమాలకు తామేమీ తక్కువ కాదంటుగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అతని తమ్ముడు కోసం అరాచకాలు అక్రమాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. ఇసుక, మట్టి మాఫియాలతో తమ్ముని కలెక్షన్ల కోసం అన్న చెపిస్తున్న అగాడాలే ఈ ఇండ్ల కూల్చివేత కార్యక్రమని లేకుంటే ఇక్కడ ఎందుకు దొంగల లెక్క పోలీస్ చే అర్ధరాత్రి వేళలో జేసిబీ యంత్రాలతో కూల్చివేతలు చేయిస్తున్న ఘటనలో ఇందుకు నిదర్శనమన్నారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబం లక్ష ఓట్లు సాధించి అధికార పీఠం ఎక్కడమనేది అందరూ ఆలోచించాలన్నారు. లేదంటే ఇటాంటి కూల్చివేతలు దాడులు మితిమీరి పోయే ప్రమాదం ఉందన్నారు.

## అరటి పండ్లు దానం చేసిన వైశ్య సంఘ నాయకుడు

**సూర్య, మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శు క్రవారం అంతరాలయంలోని స్వామివారి అలంకరణకు 2001 అరటి పనులను రామన్నపేటకు చెందిన జిల్లా వైశ్య సంఘ నాయకుడు పోచమల్ల ప్రవీణ్ కుమార్ ప్రత్యేక పూజల అనంతరం అరటి పండ్లను ఆలయానికి వచ్చిన హనుమాన్ దీక్షాపరులకు, భక్తులకు అందజేశారు.



## రాజన్న సేవలో రాష్ట్ర సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టార్ జనరల్ విద్యాసాగర్ రెడ్డి

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ పి. విద్యాసాగర్ రెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి మండపంలో వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ లడ్డూ ప్రసాదం అందజేసి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. వీరి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

## ఎండ తీవ్రతతో వృద్ధురాలు మృతి

**సూర్య, వీణవంక**



రోహిణి కార్తె ప్రారంభమైనప్పటి నుండి రోజురోజుకి భానుడి తీవ్రత ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలు అల్లాడుతున్నారు. వీణవంక మండలం కు చెందిన కళ్యాణం రామక్క అనే వృద్ధురాలు ఎండ తీవ్రత తట్టుకోలేక శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. ఎండ వేడిమి ఎక్కువగా ఉండడం వల్లనే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

# మద్యం మత్తులో యువత చిత్తు.....

**- మద్యానికి బానిసై ఛిద్రమవుతున్న జీవితాలు.. - డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ తీరు మారని వైనం.**

**- మద్యం అతి వేగంతో ఎక్కువ ప్రమాదాలు**

**సూర్య గంభీరావుపేట**

మద్యం,పొగ,మత్తు పదార్థాలకు బానిసలై యువత ప్రమాదాలకు గురై అర్థాంతరంగా తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. మద్యం పొగ మత్తు సేవించడం వల్ల యువత బంగారు భవిష్యత్తును చేజేతుల నాశనం చేసుకుంటున్నారు. ఆర్థికంగా సామాజికంగా దెబ్బతినడమే కాకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తి పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో చిన్న భిన్నమయ్యే ప్రమాదం ఎంతో ఉంది. తాగిన మైకంలో యువత గొడవలు పడటం అతివేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురి కావడం జరుగుతుంది. కుటుంబ కలహాలు దొంగతనాలు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం లాంటివి నిత్యం ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి.గతంలో గంభీరావుపేట మండలంలో యువకులు మద్యం తాగి పెళ్లి వేడుకలలో గొడవలు పెట్టుకుని కేసులు నమోదైన సందర్భాలు సంఘటనలు కూడా ఉన్నాయి. బాగా చదువుకుని ప్రయోజకులు



అవుతారని,కన్నవారి కలలు నిజం చేస్తారని అనుకుంటే కొందరు కన్నవారికి భారం అవుతు న్నారు.తెలిసి తెలియని వయసులో తాగుడుకు మధ్యానికి పొగకు మత్తుకు బానిసలై జీవితాలను చేతులారా చేజార్చుకుంటున్నారు. పోలీసులు ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహిస్తున్నప్పటికీ యువత తీరు మారడం లేదు.బాగా చదువుకొని రాబోయే తరానికి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆశీద్దాం.

## యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి

యువత మద్యానికి పొగకు బానిసలై జీవితాలను కోల్పోవద్దు.మద్యం మత్తులో గొడవలు పడటం వలన క్రిమినల్ కేసులు నమోదైతే జీవితాలను నాశనం చేసుకున్న వారవుతారు. మద్యానికి పొగకు బానిసలై అనారోగ్యం పాలు కావొద్దు. మంచి జీవితాలను లక్ష్యంగా ఎంచుకొని యువత ముందుకు వెళ్లాలి.మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తాం.యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి కుటుంబానికి దుఃఖాన్ని మిగకల్చా కూడదు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలి.



**– బి.రామ్మోహన్**
**ఎస్ఐ, గంభీరావుపేట**

## అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించాలి

**-కరీంనగర్ సత్తా చాటాలి**

**- గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించాలి**

**- మాస్టర్ అథ్లెటిక్స్‌కు ఎంపికైన క్రీడాకారులను అయోధ్యకు సాగనంపిన ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఉదయం ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో ఈనెల 5 నుంచి 7 వరకుజరిగే ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ కు ఎంపికైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడాకారులను జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడలకు ఉమ్మడి కరీంనగర్ క్రీడాకారులు ఎంపికవడం హర్షణీయమని,క్రీడల్లో మన కరీంనగర్ సత్తా ఏంటో చూపాలని, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించాలన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకుంటూ ముందుకు సాగాలని యువతకు పిలుపునిస్తూ ఆది శ్రీనివాస్ క్రీడాకారులకు “ఆల్ ద బెస్ట్” తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, అన్నారం శ్రీనివాస్, క్రీడాకారులు (రాజన్న సిరిసిల్ల జిల్లా)



మాస్టర్ అథ్లెటిక్స్ కార్యదర్శి జి .శేఖర్,జాయింట్ సెక్రెటరీ చింతలపల్లి మునిందర్ రెడ్డి, (పెద్దపల్లి)కార్యదర్శి కె.మహేంద ర్‌రెడ్డి, అథ్లెట్స్ కముటం రామాను జమ్మ, నాయిని శంకర్, అబ్దుల్ పఠాన్,లక్ష్మణ్,కమల్, జవ్వాజి లక్ష్మణ్ లు,తదితరులు పాల్గొన్నారు.

## పేరుకు పోయిన చెత్త కుప్పలు...

**- పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించండి.**

**- బిజెపి మండలాధ్యక్షుడు గంట అశోక్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రధాన రహదారి తో పాటు కాలనీలలో చెత్తకుప్పలు పేరుకుపో యాయని పారిశుద్ధ కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వ కపోవడంతో విధులకు రావ డం లేదని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్ మండి పడ్డారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, విధుల్లో చెత్త సేకరణ తరలింపు జరగకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయింది. ఇళ్లలో చెత్తను రోడ్లపైకి తెచ్చి పడేస్తున్నారు దీంతో ప్రధాన కూడల్లలో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. వీటిని కుక్కలు పందులు పశువులు చిందరవందర చేయడం చెత్త నుంచి తీవ్ర దుర్వాసన వేద జల్లుతోందని ప్రజలు రోగాల బారిన పడుతున్నారని,అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోయిందని, మురికి కాలువలు కంపు కొడుతున్నాయని అన్నారు. మంచినీటి సరఫరా చేయకపోవడం పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రత్యేక అధికారులు సమస్యపై దృష్టి సారించి పారిశుద్ధ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించి మండలంలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర్మం చేపడతామని హెచ్చరించారు. స్థానిక ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న మనోహర్ రెడ్డి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణం లోని భగవంతరావు నగర్ లో జరిగిన “ఎన్నం” వారి శు భకార్యంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. వారి వెంట కౌన్సిలర్ గోలి మహేష్,బొందిల శ్రీనివాస్, గుడిసె దేవరాజు తదితరులు ఉన్నారు.

## పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా కనగర్తి వాసి నియామకం

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన మహ్మద్ ఇనాయతుల్లాను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్‌గా నియ మిం చారు.గ్రామానికి చెందిన ఇనాయతుల్లా పిసిసి లీగల్ సెల్ కన్వీనర్ గా నియమితులు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన మహ్మద్ఇనాయతుల్లా ఎంఏ, ఎల్ఎల్బీ, బీజీజే చదివి రాష్ట్ర ఉర్దూ అకాడమీ మెంబర్ బోర్డ్ గవర్నర్, స్ఫిన్ఫెడ్ కార్పోరేషన్ డైరెక్టర్ గావిద్యావంతుల వేదికలో పనిచేశారు. ప్రస్తుతం హైకోర్టు న్యాయవాధిగా కొనసాగుతున్న ఇనాయతుల్లా పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ గా నియమితులు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పోచమ్మ బోనాల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిర్వహించిన పోచమ్మ బోనాల ఉత్సవం లో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు వాయిద్యాల మధ్య బైండ్ల వాళ్ళ కోలాటాల మధ్య ప్రతి మున్నూరు కాపు మహిళా సోదరీమణులు బోనం ఎత్తి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఎంతో సంతోషంగా ఉందని అమ్మవారి కృపా కటాక్షములు మున్నూరు కాపు సంఘంతో పాటు మండల ప్రజలందరిపై ఉండి సకాలంలో వర్షాలు పడి పంటలకు కొదువ లేకుండా తల్లి సల్లంగా చూడాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపంటీ రామస్వామి మున్నూరు కాపు ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు రాచర్ల రాజు ప్రెస్ అకాడమీ రాష్ట్ర నాయకులు రాచర్ల లక్ష్మీనారాయణ కుల సంఘ నాయకులు దారం రామచంద్రం పోన్ శెట్టి సురేష్ ఫోన్ చెట్టి మహేష్ ఫోన్ చెట్టి తిరుపతి ఉలిసే గిరి ప్రసాద్ లోలపు శేఖర్ లోలపు వేణు తోట శ్రీనివాస్ కుల సంఘ సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ చేసిన రాజన్నాలయ ఎలక్ట్రికల్ ఏఈ శేఖర్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం లో ఎలక్ట్రికల్ ఏ.ఈ.గా విధులు నిర్వహి స్తున్న డి. శేఖర్ శక్రవారం తన పదవీ విరమణ సందర్భంగా ఆల య ఈ.ఓ.రామకృష్ణ తన కార్యా లయంలో శేఖర్ ను శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సంకెపల్లి హరికిషన్, గౌరవ అధ్యక్షుడు సీరిగిరి శ్రీరాములు,కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్, ఈ.ఈ. రాజేష్,ఏ.ఈ.ఓ.నవీన్, నమిలకొండ రాజేశ్వర్,కట్కూరు వెంకన్న, తదితర ఉద్యోగులు శాలువాతో శేఖర్ ను ఘనంగా సత్కరించారు.

## రాజన్నను దర్శించుకున్న సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్ కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆశీర్వ చన మండపంలో స్వామి వారి ఆశీర్వచనం కల్పిం చారు. అనంతరం స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.

# జెడ్పీ డిప్యూటీ సీఈఓకు ఘన సన్మానం

## - రిటైర్మెంట్ సందర్భంగా ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య నాయకులు

**సూర్య కోరుట్ల అర్బన్**

నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి (డిప్యూటీ సీ.ఈ.ఓ) దొంతుల సుందర వరదరాజన్ అందించిన సేవలు అభినందనీయం అని పలువురు కొనియాడారు. రాజన్ పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జడ్.పి సి.ఇ.ఓ శ ఉష, వివిధ శాఖల అధికారులు నిజామాబాద్ జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సమావేశానికి కోరుట్లకు చెందిన ఆర్యవైశ్య నాయకులు పట్టణ ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు మంచాల జగన్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కముటాల భాస్కర్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ శక్కరి అశోక్ శ్రీ



ఉప్పులపు భూపతి తదితరులు హాజరై ఘనంగా సన్మానించారు.డిప్యూటీ సీఈఓ సుందర వరదరాజన్ ను వారి సతీమణి అమర్ రాణిలను పూలమాలలు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. గ్రామ డెవలప్ మెంట్ అధికారిగా (విడివో ) గా ప్రభుత్వ విధుల్లో చేరిన సుందర వరదరాజన్, ఎలాంటి రిమార్క్ లేకుండా పంచాయతీరాజ్ శాఖలో 35 సంవత్సరాల సర్వీస్ ను పూర్తి చేసుకోవడం ఎంతో గొప్ప విషయమని అతిథులు అభినందించారు. వివిధ హోదాలలో ఆయన అందించిన సేవలను అధికారులు, బంధు మిత్రులు కొనియాడుతూ, శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కాగా, తన ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి సుందర వరదరాజన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాల MPDO, కార్యదర్శులు, అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# పదవి అనే మానసిక రోగం కల్వకుంట్ల కుటుంబం డిఎన్ఏ

## - యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్

**సూర్య కోరుట్ల అర్బన్**

పదవి అనే మానసిక రోగం కల్వకుంట్ల కుటుంబం డిఎన్ఏ అని యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ అన్నారు.యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ మాట్లాడుతూ కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మూడు పర్యాయాలు తెలంగాణ సెంటిమెంట్ తో గెలిచిన విషయం మరిచి, కోరుట్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ తొత్తులు ఆత్మ పరిశీలన లేకుండా భీరాలు పలకడం తప్ప కోరుట్ల నియోజకవర్గానికి బిఆర్ఎస్ చేసింది ఏమీ ఉన్నదని యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్ లో ఉన్న



రాష్ట్రాన్ని దివాలా చేయించిన ఘనత బి ఆర్ ఎస్ అసమర్థత ప్రభుత్వం ఘనత అని, కోరుట్ల నియోజకవర్గంలో టిటిడి కళ్యాణమండపాలు, షాదిఖానాలను పునరుద్ధరణ చేయకపోవడం, నడుస్తున్న చక్కెర ఫ్యాక్టరీ మూసివేసిన ఘనత, కమీషన్ల కోసం తక్కువ ధరకు ఖాదీభూముల అమ్మకం,తక్కువ ధరకు ఖాదీ భూములను లీజుకు ఇవ్వడం,నాడు డబ్బు కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ వేసిన ఘనుడు,ప్రతీ పనిలో కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేసిన కమిషన్ రాజా కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అని, ఆయన కమీషన్ల పర్వానికి వారసత్వమే మన ప్రస్తుత కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అని అన్నారు. కోరుట్ల అభివృద్ధి గురించి ఇతరత్ర అంశాల మీద కాంగ్రెస్ నాయకులు జువ్వాడి సోదరులు విసిరిన బహిరంగ చర్చ సవాలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని, లేని పక్షంలో పదవి ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఎప్పుడు నిలిచి ఉన్న జువ్వాడి సోదరుల మీద చేసిన పనికి మాలిన ఆరోపణలను వెనక్కి తీసుకుని వీటికి బదులుగా యావత్ కోరుట్ల ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ముహమ్మద్ నసీర్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డ్రెసులు సకాలంలో అందేలా చర్యలు

**-జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు**

**సూర్య జగిత్యాల**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు అందించే డ్రెసులు సకాలంలో అందేలా చూడటం జరుగుతుందని, అందుకోసం ఆయా మండలాలల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళ సంఘాల ద్వారా కుట్టించడం జరుగుతుందని ఇలాంటి అవకాశాల ద్వారా మహిళలకు మంచి ఆర్థిక ఉపాధి లభించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం చల్ గల్,పొలాస, పోరండ్ల గ్రామాల్లో మహిళ సంఘాల సభ్యుల ద్వారా తయారు చేస్తున్న దుస్తులను ఆయన పరిశీలించడం జరిగింది. మహిళలకు ఇది మంచి అవకాశం అని ఇంకా మహిళలు ఎక్కువ సంఖ్యలో కుట్టుటకు ముందుకు రావాలని,పర్యవేక్షణ కు మండల ఎపియం లు,సి.సి.లు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా డిపియం లు విజయభారతి, మల్లేశం,ఎపియం వి.గంగాధర్, సిసిలుపి.గంగారాం,బి.రవిందర్,వి.ఓ.ఎలు,వి.ఓ.అధ్యక్షురాళు ,,కుట్టు పని చేస్తున్న సభ్యురాళ్లు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మామిడి తోటలో అగ్ని ప్రమాదం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మామిడి తోటలో శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. స్థానికులు ఎమ్మెల్యేకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికిచేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది.



# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పోలీసులకు 2024 - అనువల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు

**ముఖ్య అతిథిగా హాజరైన మల్టీజోన్ ఐ.జి.- 1 ఎ. వి . రంగనాథ్, ఐపీఎస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పోలీసులకు నిర్వహిస్తున్న 2024 వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ శుక్రవారంనాడు కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు ముగిసింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్టీజోన్ ఐ.జి.- 1 ఎ. వి . రంగనాథ్, ఐపీఎస్. హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఐజీ గారికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ పుష్పగుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు. పోలీస్ ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు గౌరవ వందనము అందించారు. తరువాత జట్ల వారీగా స్పోర్ట్స్ పెరేడ్ నిర్వహించారు. తదనంతరం స్పోర్ట్స్ మీట్ లైట్ వెలిగించారు. రెండు రోజులపాటు జరిగిన ఆటలు క్రీడలను ఒక ఏవీ రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా మల్టీజోన్ ఐ.జి.- 1 ఎ.వి. రంగనాథ్, ఐపీఎస్. మొన్నటి వరకు ఎన్నికల హడావుడి వుండి మరో నాలుగు రోజుల్లో ఎన్నికల కౌంటింగ్ ఉండగా ఈ మధ్య గల అతి తక్కువ విరామంలో విధుల్లో నిమగ్నమై వున్న పోలీసులకు అతి తక్కువ సమయంలో చాలా గొప్పగా ఈ మీట్ నిర్వహించారన్నారు. ఇందుకు గాను పోలీస్ కమీషనర్ ను అభినందించారు. నిత్యం విధుల్లో వుండే పోలీసులకు ఇటువంటి ఆటల వలన మానసికోల్లాసమే కాకుండా శారీరక ధృడత్వంతో పాటు ఆత్మవిశ్వాసమూ పెంపొందుతుందన్నారు. ఈ మీట్ లో భాగంగా సిబ్బందికి అథ్లెటిక్స్ ,వాలీబాల్ , ఫుట్ బాల్ , క్రికెట్, బ్యాడ్మింటన్ , హ్యాండ్ బాల్, కబడ్డీ లతో పాటు మొత్తం 12 క్రీడల్లో పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు.



# సాయినాథుని సన్నిధిలో దేవాదాయ శాఖ సంయుక్త కమిషనర్

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి రామ దేవాలయంలో శుక్రవారం దేవాలయ వార్షికోత్సవము సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ రామకృష్ణారావు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరిని దేవాలయ కార్యనిర్వహణాధికారి ,అర్చకులు సిబ్బంది ఘనంగా స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరము కార్యాలయంలోని రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈయన వెంట కార్యనిర్వహణాధికారి కె.కాంతారెడ్డి ఆలయ సిబ్బంది అర్చకులు ఉన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

**సూర్య జగిత్యాల**




దేశం కోసం సర్వస్వాన్ని అర్పించిన మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర ప్రతినిధి ఆకుతోట వెంకటరమణారెడ్డి అన్నారు. గౌతమ బుద్ధుడు,వీరసావర్కర్, భాగ్యరెడ్డి వర్మ, రాణి అహల్యాబాయ్ హోల్కర్ ల జయంతి ఉత్సవాలను శుక్రవారం స్థానిక గీత గ్రంథాలయంలో నిర్వహించారు. సామాజిక సమరసత వేదిక జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ దేశ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ, స్వాతంత్ర సాధన కోసం కృషిచేసిన మహనీయుల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. కుల వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు కనికరం లచ్చన్న, కార్యదర్శులు భూమారెడ్డి, సూర్యనారాయణ, మదన్మోహన్, కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జాబితాపూర్ మహిళ సంఘ సభ్యురాలి యూనిట్

**సూర్య జగిత్యాల**



హైదరాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జూన్ 2న జరిగే వేడుకలకు జగిత్యాల జిల్లా నుండి జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన స్వశక్తి సభ్యురాలు భారతపు శ్యామల హెూం ఫుడ్ యూనిట్ ఎంపిక అయ్యింది.శ్యామల మంచి నాణ్యత తో కూడిన పిండి వంటలు చేయడం, విదేశాలకు కూడా పంపండం జరుగుతుంది. ఆలాగే వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు శ్యామల యూనిట్ ని ప్రదర్శన లకు వెళ్లడం జరుగుతుంది.గ్రామీణాపేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జూన్2 న మహిళ సంఘాల వివిధ ఉత్పత్తుల ప్రదర్శన లో జిల్లా నుండి ఈ యూనిట్ ఎంపిక కావడం పట్ల జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, మండల ఆదికారులు,మండల, గ్రామ సమాఖ్య సభ్యులు, సిబ్బంది పలువురు అభినందనలు తెలియజేశారు.డిపిఎం వెంకటేశం, ఏ పి ఎం వి.గంగాధర్, సి.సి.మరియా,వి.ఓ.ఏ.లు లలిత,ప్రమోద్ తదితరులు ఉన్నారు